## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం- ఎమ్మెల్యే మద్దిపాటి




**గోపాలపురం పెన్ పవర్ సెప్టెంబర్ 20** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు అన్నారు. గోపాలపురం నియోజకవర్గం లోని నల్లజర్ల గ్రామపంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అయ్యింది అని అయితే సంక్షోభంలోనూ సంక్షేమం చేసి కూటమి ప్రభుత్వం నిరూపిస్తుంది అని కొనియాడారు. అభివృద్ధికి రెక్కలు వచ్చాయని ప్రభుత్వం అధికారంలోకి రావడం కొద్దే మెగా డీఎస్సీ ప్రకటన, పెన్షన్లు ఒకే దాపగా పెంచిన మూడు నెలల బకాయి తో పాటు లబ్ధిదారులకు అందించడం, ల్యాండ్ టైటిల్ రద్దు చేయడం, పేదలకు ఐదు రూపాయలకే ఆహారం అందించే అన్న క్యాంటీన్లను పునరుద్ధరించడం తదితర కార్యక్రమాలను ప్రభుత్వం ఎంతో చాకచక్యంగా ఏర్పాటు చేసింది అని వెంకటరాజు అన్నారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం కోసం సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లి జ్యోతి, మండల పరిషత్, తహసిల్దార్ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# భారతీయ సంస్కృతిలో హస్త కళలు ఒక భాగం

## -ఎంపీ డి.పురాందేశ్వరి, జిల్లా కలెక్టర్ ప్రశాంతి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :**మన భారతీయ సంస్కృతితో ముడిపడి వున్న హస్త కళలను కాపాడుకుంటూ ఆ వృత్తుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ప్రోత్సహాన్ని అందించే దిశగా పి ఎం విశ్వకర్మ అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీ దగ్గుబాటి పురాందేశ్వరి, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ మొదటి ఏడాది పురోగతి ప్రారంభ కార్యక్రమంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి స్వాలంబి గ్రౌండ్, వార్ధా, మహారాష్ట్ర నుంచి పాల్గొనడం జరిగింది. జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక జాంపేట ఉమా రామలింగేశ్వర కల్యాణ మండపం నుంచి వర్చువల్ విధానంలో వీక్షించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీ దగ్గుబాటి పురందేరేశ్వరి, కలెక్టర్ పి. ప్రశాంతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎం పి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ఆధునిక ఉపకారణాల్లో నైపుణ్యత, అభివృద్ధికి మార్గ సూచికని, నైపుణ్యం తోనే దేశం యొక్క నవనిర్మాణ దిశగా సాధ్యమవుతుందన్నారు. భారతీయ సంస్కృతిలో హస్త కళలు ఒక భాగం అన్నారు. హస్తం కళలు పై ఆధారపడిన చేతి వృత్తి కళాకారులు ఎదుర్కొనే వారి ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని వారికి ఆయా హస్త కళల్లో నైపుణ్యత తో కూడిన శిక్షణ అందించి లక్ష రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. వంశ పారంపర్యంగా వస్తున్న కుల వృత్తులు మన సంస్కృతితో ముడిపడి ఉండటంతో వాటికి ప్రత్యేక గుర్తింపు తెచ్చే విధంగా గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్రమాల ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విశ్వకర్మ పథకం ద్వారా రూ .500 ఉపకార వేతనం, శిక్షణ పూర్తయిన తర్వాత రూ .15 వేల కిట్స్ అందించడం తో పాటు , బ్యాంకుల ద్వారా లక్ష రూపాయల రుణ సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో 13 హస్త కళలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా కులవృత్తుల ప్రోత్సహించే ఉద్దేశంతో నమోదు కార్యక్రమాన్ని డిజిటల్ ఫ్లాట్ ఫారం కి తీసుకురావడం జరిగిందన్నారు. ఎంపిక కాబడిన ఆయా వృత్తులు వారు పంచాయితీలు ద్వారా నేరుగా జిల్లా కలెక్టర్ కి అక్కడ నుంచి రాష్ట్ర స్థాయి కమిటీ కి తదుపరి బ్యాంకు కు పంపడం జరుగుతుందన్నారు. వీరు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యంతో పాటు ఆన్లైన్ సౌకర్యాన్ని రిజిస్ట్రేషన్ నుంచి బిజినెస్ వరకు జిల్లా స్థాయి కమిటీ ఆద్వర్యంలో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వివిధ వృత్తులకు సంబంధించి 1427 మంది ఎంపిక కాగా వీరిలో 1251 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, దరఖాస్తు చేసుకున్నావారిలో మరో 1209 మంది కొత్తగా పేర్లు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి జే పి మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ పి ఎం విశ్వకర్మ పథకం లో శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్స్ ను అందించి రు. లక్ష రూపాయల రుణాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా శిక్షణ పొందుతున్న చేతి వృత్తి కళాకారులు దినదిన ప్రవర్ధమానం చెంది వ్యాపారులుగా ఎదగాలని కోరుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 5 గురికి ఒక్కొక్కరికి రు. లక్ష రూపాయలు చొప్పున బ్యాంక్ ద్వారా మంజూరు చేసిన రుణాల చెక్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోము వీర్రాజు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డివి ప్రసాద్ , యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ ఎ. విశ్వేశ్వరరావు, ఎస్బీఐ ఆర్ ఎం శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్మెంట్ జెడి శాంతి, శ్రీ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ముసునూరి సునీల్, డిఎస్డిఓ కొండలరావు, ఓబిసి సతీష్, బి జెపి స్టేట్ ప్రెసిడెంట్ రేలంగి శ్రీదేవి, విశ్వకర్మ ప్రోగ్రాం ఆర్గనైజర్ సత్య సాయి, డి ఆర్ డి ఎ పీడీ - ఎన్ వివిఎస్ మూర్తి,హలబ్ధిదారులు పాల్గొన్నారు.

# మాది మంచి ప్రభుత్వం.. మన్ననలు పొందిన ప్రభుత్వం.






## దోమాడ పర్యటనలో ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 20** మాది మంచి ప్రభుత్వం.. ప్రజలతో మన్ననలు పొందిన ప్రభుత్వం... భవిష్యత్తులో ప్రజలందరి చేత సెహభాష్ అనిపించుకుంటూ పాలన అందించే ప్రభుత్వం అంటూ అనపర్తి బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పెదపూడి మండలం దొమాడలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసినా, ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా పాలన సాగింస్తూదని తెలిపారు. ఇచ్చిన మాటా ప్రకారం పెన్షన్ ఒకేసారి రూ.1000/- పెంచి రూ.4,000/- చేయడమే కాకుండా హామీ ఇచ్చిన మేరకు రూ. 3,000/- కలసి 7,000/- రూపాయలను మొదటి నెల ఒకటవ తారీఖునే ఇచ్చామని తెలిపారు. అంతే కాకుండా సెప్టెంబర్ ఒకటవ తేదీ సెలవు వస్తుందని లబ్దిదారులు ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో ముందు నెల ముప్పైయవ తారీఖునే పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అయిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం మొదటి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టి 16 వేల టీచర్ పోస్టులకు భర్తీ చేస్తున్నారని వివరించారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగింది. దీపావళి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ప్రారంభి%శీ%చడం జరుగుతుంది. చంద్రబాబు నాయుడు,పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల కోసం అలుపెరుగని సేవ చేయడానికి సిద్దంగా వున్నామని తెలిపారు. అనపర్తి నియోజకవర్గం సంబంధించి రామవరం - రాయవరం రోడ్ అభివృద్ధి చేయడం కోసం కోటిన్నర నిధులు మ%శీ%జూరు చేయడం జరిగింది. నిన్న పనులు మొదలు పెట్టడం జరిగింది. నియోజకవర్గంలో 14 కోట్లతో సీసీ నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం జరిగింది త్వరలో పనులు మొదలు పెట్టడం జరుగుతుంది.అదే విధంగా కెనాల్ రోడ్ మరమ్మత్తులు కోసం 6.33 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి త్వరలో పనులు మొదలు పెట్టడం జరుగుతుంది. అదే విధంగా దాదాపుగా 10 కోట్లతో ఏడు దేవాలయాలను అభివృద్ధి చేయడం కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అదే విధంగా రంగపేట - ముకుందవరం రోడ్ మరియు రంగంపేట - సింగంపల్లి రోడ్ అభివృద్ధి కోసం 7.50 కొట్లు మంజూరు చేయడం జరిగింది. దాదాపుగా పనులు పూర్తి కావడం జరుగుతుంది. బిక్కవోలులో శ్రీ లక్ష్మి గణపతి ఆలయం, శ్రీ గోలింగేశ్వర కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, మామిడాడ లో శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం, కోదండ రామాలయం నాలుగు దేవాలయాలు కలిసి ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయడం కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఇదే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందు ఉంచారని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని రామకృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో పెదపూడి మండల ఎన్డీఏ నాయకులు, దొమాడ గ్రామ ఎన్డీఏ చెప్పు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వర్షాల వలన నష్టపోయిన మూడు కుటుంబాల వారికి నిత్యాసర వస్తువులను సామాగ్రిని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

# ఆర్థిక సంక్షోభంలోనూ లబ్ధిదారులకు సంక్షేమం



### - ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందని అందుకు ఈ వంద రోజుల్లో అమలు చేసిన కార్యక్రమాలే నిదర్శనమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 1,2,49,50 డివిజన్లకు సంబంధించి లాలా చెరువు చౌడేశ్వరి నగర్ వాంబే కాలనీలో ఏర్పాటుచేసిన" ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన కుమార్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వై శ్రీను, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, స్థానిక నాయకులు అధికారులతో కలిసి శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!" అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం అన్నారు. పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అని ఆయన పేర్కొన్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు నిధులను అందించి పంచాయతీలకు ప్రాణం పోశామన్నారు. ఉద్యోగస్తులకు ఒకటవ తేదీన జీతాలు అందిస్తున్నామన్నారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి గడిచిన వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించాలని దిశగా పనిచేస్తున్నాయన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర సహకారం చేస్తుందని ఆ దిశగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటీవల విజయవాడ నగరం వరదలలో ఆర్థిక నష్టాన్ని ఆపలేకపోయినా ప్రాణ నష్టం లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రిలా కాపాడారని ఆయన పేర్కొన్నారు. రాబోయే దివాళి నాటికి ఇచ్చిన హామీలు మరొక పథకం అయిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. గత ప్రభుత్వం అన్యాయంగా అర్హులైన వారికి కూడా పెన్షన్ ఇవ్వలేదని, అటువంటి వారిని గుర్తించే వారి అర్హత మేరకు పెన్షన్లు అందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. అదేవిధంగా 50 సంవత్సరాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు వారి అర్హత మేరకు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రయోజనాలు కోరుతూ ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు తెలియజేసే విధంగా ఆరు రోజులు పాటు నగరంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాక్షాత్తు కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కూడా జంతువులు నుంచి తీసిన కొవ్వు ను ఆవు నెయ్యిగా సృష్టించి గత ప్రభుత్వం కల్తీ నెయ్యి సప్లై చేయటం అనేది క్షమించరాని నేరమని, ఇందుకు దేవుడే వారికి శిక్షను విధించడం వలన 11 సీట్లకే పరిమితమయ్యారని పేర్కొన్నారు. ఈ 100 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రతను కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని త్వరలో ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆ దిశగా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ కాతన్ గార్గ్ మాట్లాడుతూ నగరంలో మూడు అన్న క్యాంటీన్ అవి విజయవంతంగా నడుస్తున్నాయని మరో రెండు అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా కాలుష్య రహిత నగరం గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాల్లో ప్రయోజనాలను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడ్డిగ రాధా, ఆయా డివిజన్ల ఇంచార్జ్ లు మరుకుర్తి రవి యాదవ్, కడలి రామకృష్ణ, దుత్తరపు గంగాధర్, స్థానిక నాయకులు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పి.ఎం.సత్యవేణి, ఎస్. ఈ జి సాంబశివరావు నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** వందరోజుల పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ టిడిపి ఇంచార్జి వలవల బాబ్జి బిజెపి ఇన్చార్జి ఈతకోట తాతాజీ కోరరు. శుక్రవారం పెంటపాడు మండలం ముదునూరు పీహెచ్సీ వద్ద ఏర్పాటుచేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. అధికారంలో ఉండగా ఒక్క రోడ్డును కూడా వేయలేదని తెలిపారు పవన్ కళ్యాణ్ ఆఫీసర్ మేరకు తాను నియోజకవర్గంలో మంచినీటిపై దృష్టి సారించాలని తెలిపారు ప్రధానమంత్రి సహకారంతో రాష్ట్రానికి ఆర్థిక సంఘం నిధులు రెండు పర్యాయాలు విడుదల అయ్యాయని తెలిపారు అన్ని కార్పొరేషన్ల నిధులు దుర్వినియోగం చేశారని తెలిపారు ఎస్సీ కాలనీలో సౌకర్యాలు లేవని తెలిపారు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారని వివరించారు ప్రతి ఉద్యోగి నెల మొదటి రోజున జీతాలు తీసుకు వెళుతున్నారని స్పష్టం చేశారు ఇప్పటివరకు రాష్ట్రంలో 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించామని 176 క్యాంటీన్ పెంటపాడు లో ప్రారంభిస్తామని తెలిపారు తాడేపల్లిగూడెంలో క్రికెట్ స్టేడియం నిర్మిస్తున్నామని



అంతేకాకుండా ఎయిర్పోర్టు కూడా నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఇందుకోసం స్థల సేకరణ చేయాలని ఆర్డీవోను ఆదేశించినట్లు తెలిపారు. వలవల బాబ్జి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ఒక్క రూపాయి కూడా పంచాయతీలకు ఇవ్వలేదని విమర్శించారు తాతాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని సమస్యలుంటే చెప్పాలని తెలిపారు.

## దేవీపట్నం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే.షరీఫ్.....



**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్20:** మండలంలో పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా కే.షరీఫ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు,జోదం,అక్రమ మద్యం, తదిపర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గతంలో ఏజెన్సీలో గంగవరం,జడ్డంగి, స్టేషన్లో పనిచేశానని ఏజెన్సీ పట్ల పూర్తి అవగాహన ఉందని తెలియజేశారు.పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలుపుతూ ఘన స్వాగతం పలికారు.

## దేవీపట్నం మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం...

### మండల విద్యాశాఖ అధికారి ఎస్.బాలుదొర..



**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్20:** మండలంలో ఇందుకూరుపేట స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శిరసం బాలు దొర క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. సామర్థ్యాలను మెరుగుపరచుకుంటూ విజయ బావుటను ఎగరవేయాలని అన్నారు. ఎస్జిఎఫ్ క్రీడల్లో కోకో,కబాడీ,వాలీబాల్,బ్యాట్మెంటన్,యోగ,అథ్లెటిక్స్, పోటీలలో పాల్గొనేందుకు మండలంలోని దామనపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు,కొత్తవీధి విద్యార్థులు,ఇందుకూరుపేట విద్యార్థులు,దేవీపట్నం హై స్కూల్ విద్యార్థులు,శరభవరం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, సత్యవతి,బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం






**వై రామవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులైన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నుండి చేపట్టడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించడం, వంద రోజులు మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇంటి ఇంటికి అంటించడం చవిటి దిబ్బలలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చవితి దిబ్బల సచివాలయంలో మండల వ్యవసాయాధికారిణి రైతులకు మినుములు విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పాడైపోయిన పంచాయితీ భవనం పరిశీలించడం జరిగిందని, దీని స్థానంలో కొత్త భవనం నిర్మించడానికి ప్రపోజల్స్ పై అధికారులకు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చిట్టిబాబు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయం సిబ్బంది, సర్పంచ్,గ్రామ పెద్దలు పాల్గొన్నారని తెలిపారు.

## ఎస్సీ పేటలో అన్న సమారాధన



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** జగ్గంపేట ఎస్సీ పేటలో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక 21 నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గణపతి పందిరి వద్ద అన్న సమారాధన నిర్వహించారు. సుమారు 2వేల మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వలంటీర్ వ్యవస్థ కొనసాగిస్తారా.. లేదా..?






### వలంటీర్లపై నోరు మెదపని రాష్ట్ర ప్రభుత్వం

### వలంటీర్ల పనంతా సచివాలయ సిబ్బందికే

**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** గత వైసీపీ ప్రభుత్వంలో వలంటీర్ వ్యవస్థతో అన్ని ప్రభుత్వ పనులు నడిచేవి. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతీ సంక్షేమ పథకం ప్రజలకు అందించడానికి వలంటీర్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నెలకు రూ.5వేలు వేతనం కల్పించి వారితో పింఛన్లు పంపిణీ మొదలు అన్ని పనులు చేయించేది. వలంటీర్ వ్యవస్థ రావడంతో పంచాయతీ వ్యవస్థ గాడి తప్పింది. గతంలో పింఛన్లు ఇతరేత్ర అంశాలన్నీ పంచాయతీల ద్వారానే జరిగేవి. లోకల్ కార్యకర్తలకు సమస్య తెలిపితే పంచాయతీల ద్వారా పరిష్కరించేవారు. కానీ వలంటీర్ వ్యవస్థ వచ్చాక కార్యకర్తలు, పంచాయతీలకు పని లేకుండా పోయింది. ఒకానొక సందర్భంలో వలంటీర్లను పార్టీ పనులకు సైతం వాడుకునేవారు. చాలా వరకు వలంటీర్లు వైసీపీ సానుభూతిపరులే ఉండేవారు. 50 ఇళ్లకు ఒక వలంటీర్ను నియమించడంతో వారు ఆ50 కుటుంబాలతో మమేకమై వారికి కావాల్సింది చేసిపెట్టేవారు. ప్రభుత్వం అన్ని పనులు వలంటీ ర్లకు అప్పగించడం వారికి నెలకు రూ.5వేలు మాత్రమే గౌరవ వేతనం ఇవ్వడంతో అప్పట్లో పలుసార్లు గౌరవవేతనం పెంపుపై ఆందోళన నిర్వహించిన సందర్భాలు లేకపోలేదు. దీంతో అప్పటి వైసీపీ ప్రభుత్వం వారిని బుజ్జగించేందుకు ఉత్తమ వలంటీర్లుగా ఎంపిక చేసి వారికి రూ.25వేలు, రూ.10వేలు చొప్పున న గదు బహుమతులు అందించి సత్కరించేవారు. ముఖ్యంగా వలంటీర్ వ్యవస్థ రావడంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందనే చెప్పాలి. ఇంత వరకు బాగానే ఉంది.

**ఎన్నికల నేపథ్యంలో రాజీనామాలు పరంపర**

2024లో ఎన్నికలు మొదలయ్యే సమయంలో ఈవలంటీర్లను ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించవద్దని కోర్టు ఆర్డర్ ఇచ్చింది. అయితే అప్పటికే వలంటీర్లంతా ప్రజలతో మమేకమై ఉండడంతో వైసీపీ నాయకులు వలంటీర్లతో రహస్య సమావేశాలు నిర్వహించి ఇంటింటికి వెళ్లి మీ పరిధిలోని 50 ఇళ్లల్లో ఓట్లు వైసీపీకే వేసేలా ప్రజలను ప్రభావితం చేయాలని సూచించేవారు. వలంటీర్లకు మంచి బహుమతులను సైతం ఇచ్చినట్లు తలోమాట వినిపించేది.

దీనిపై ఇతర పార్టీ నేతలు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశాయి. ఎన్నికల కమిషన్ ఈవిషయాన్ని సీరియస్ గా తీసుకుని వలంటీర్లు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనడానికి వీల్లేదని స్పష్టత ఇచ్చింది. ఇక అంతే అప్పటి వరకు వలంటీర్లను నమ్ముకున్న వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. ఈదెబ్బ నుంచి తేరుకోవడానికి వారు వలంటీర్ల రాజీనామా అస్త్రాన్ని ప్రయోగించారు. వలంటీర్లతో సమావేశమై రాబోయేది మన ప్రభుత్వమే మీరు తక్షణం రాజీనామా చేసి ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనండి ఈరెండు నెలల జీతాలు పార్టీ తరుపున అందిస్తామని నమ్మబలికారు. దీంతో వైసీపీ సానుభూతిపరులు చాలా వరకు రాజీనామాలు చేసేసి ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్నారు. దీనిపై అప్పుడే కూటమి నాయకులు వలంటీర్ల వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. అయితే రాజకీయ సమీకరణాల్లో వైసీపీ చిత్తుగా ఓటమి పాలైంది. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కింది. దీంతో వలంటీర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయింది.

**వలంటీర్ల పనంతా సచివాలయ సిబ్బందికే**

వలంటీర్లు చేపట్టే పనంతా ప్రస్తుతం సచివాలయ సిబ్బందే నిర్వహిస్తున్నారు. ఇంటింటికి పింఛన్ల పంపిణీ, సర్వేలు, తాజాగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటివన్నీ సచివాలయ సిబ్బంది చేపడుతున్నారు. సాధారణంగా సచివాలయంలో ఉండే పనులతో పాటు వలంటీర్లు నిర్వహించే పనులు వీరికి అప్పగించడంతో వీరికి పనిభారం పెరుగుతుందని పలువురు తెలుపుతున్నారు.

**జగ్గంపేట మండలంలో పరిస్థితి..**

జగ్గంపేట మండలంలో 478 మంది వలంటీర్లకు ఎన్నికల సమయంలో మూకుమ్మడిగా 251 మంది రాజీనామాలు చేశారు. ప్రస్తుతం 227 మంది వలంటీర్లు ఉన్నారు. వీరందరినీ ప్రస్తుతం ప్రభుత్వం ఉపయోగించుకోవడంలేదు. వీరికి జీతాలు కూడా ఇవ్వడంలేదు. వీరి జీతాల కోసం స్థానిక అధికారులు బిల్లులు పెడుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఇటీవల జరిగిన కేబినేట్ సమావేశంలోనైనా వలంటీర్ వ్యవస్థపై స్పష్టత ఉంటుందేమోనని ఎదురుచూసిన వలంటీర్లకు భంగపాటు తప్పలేదు. దీంతో వచ్చే నెలలో వలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా వినూత్న రీతిలో ఆందోళనలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు కథనాలు వినిపిస్తున్నాయి. అసలు వలంటీర్లను కొనసాగిస్తారా లేదా అన్నది ప్రభుత్వం తెలిపితే బాగుటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# శ్రీ గౌతమి లైబ్రేరిలో బివిపి క్విజ్ పోటీలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబరు 20:** స్థానిక శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంథాలయంలో భారత్ వికాస్ పరిషత్(బివిపి) రాజమహేంద్రవరం, గోదావరి, టంగుటూరి శాఖల ఆధ్వర్యాన భారత్ కో జానో క్విజ్ పోటీలు జరిగాయి. ముఖ్య అతిథుల జ్యోతిప్రజ్వలన , వందేమాతరం గీతాలాపనతో ప్రారంభమైన ఈ పోటీలను ఉదయం జూనియర్స్ కి, మధ్యాహ్నం సీనియర్స్ కి నిర్వహించారు. బివిపి సౌత్ రీజియన్ జనరల్ సెక్రటరీ డి పురుషోత్తమ శాస్త్రి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ జిబివి సుబ్రహ్మణ్యం, స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ టి సాయికృష్ణ, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పివిఎస్ కృష్ణారావు, రీజనల్ సెక్రటరీ (సేవ) బి అనురాధ, జయప్రద తదితరులు ప్రసంగాలు చేసారు. జూనియర్స్ విభాగంలో 24పాఠశాలలు పాల్గొనగా, శ్రీ సద్గురు విద్యాలయం, సత్యసాయి గురుకులం, రవీంద్ర విద్యానికేతన్, విజేతగా నిల్చాయి. సీనియర్స్ విభాగంలో 27పాఠశాలలు పాల్గొనగా శ్రీ సద్గురు విద్యాలయం, ప్రగతి హైస్కూలు, సత్యసాయి గురుకులం విజేతగా నిల్చాయి. విజేతలకు మెమొంటోలు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ విద్యాసంస్థల విద్యార్థులు ఈనెల 29న అనకాపల్లిలో జరిగే ప్రాంత పోటీలకు హాజరవుతారు. రాజమహేంద్రవరం బ్రాంచి ప్రెసిడెంట్ కెవివిఎస్ అవధాని వందన సమర్పణ చేసారు. గోదావరి శాఖ అధ్యక్షురాలు బి. రత్నాంబ తదితరులు పాల్గొన్నారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.



# ఫోటోగ్రాఫర్ పిల్లి రాజేష్ మరణం పట్ల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తీవ్ర సంతాపం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబరు 20:** ఇటీవల స్వర్గస్తులైన రాజమండ్రి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిల్లి రాజేష్ సంతాప సభ రాజమండ్రి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిరి శ్రీను అధ్యక్షతన తొర్రేడు బాంబే కాలనీ లో జరిగింది. రాజేష్ మరణం పట్ల తీవ్ర సంతాపం తెలియజేస్తూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెల్పింది. ఈసందర్భంగా అధ్యక్షుడు సిరి శ్రీను ,మాట్లాడుతూ రాజేష్ లేని లోటు తీర్చలేనిదన్నారు యూనియన్ కి ఏం అవసరం వచ్చిన అన్ని ముందుండి నడిపించేవారని అన్నారు గౌరవ సలహాదారులు కోని శ్రీను, మాట్లాడుతూ రాజేష్ ఎప్పుడు నవ్వుతూ ఉంటూ అందరితో ఆప్యాయంగా ఉండేవాడన్నారు. గౌరవ సలహాదారులు రావ్ అండ్ రావ్ మాట్లాడుతూ యూనియన్ అన్ని పనులు చురుగ్గా చేస్తూ ఉషారుగా ఉండే రాజేష్ ఇప్పటికీ నా కళ్ళ ముందు కనపడుతూనే ఉన్నారని అన్నారు.

గౌరవ సలహాదాలు కేతా శ్రీను మాట్లాడుతూ రాజేష్ లాంటి మంచి వ్యక్తిని ఇక చూడలేమన్నారు. గౌరవ సలహాదారులు ప్రభాకర్, సెక్రెటరీ లీలా నాగు, ట్రెజరర్ ఆషా రాంబాబు, కోఆర్డినేటర్ వానపల్లి బాబి, సలహాదారులు మయూరి శివ ,ఎస్ అండ్ ఎస్ శేఖర్, బొక్క గంగాధర్, తాడి చిన్ని, సిరి షణ్ముఖ, గుత్తుల కిరణ్, జెకె కిరణ్, వి. శివ ,గుర్రం నాగబాబు, ఎస్. బుజ్జి, సుంకర రాంబాబు,పేర్రాజు, ఎస్పీ ప్రసాద్ ఎం.



రాంబాబు, ఆకుల సూరిబాబు, లాలాచెరువు ఆనంద్, రవీంద్ర, రెడ్డి ,లక్ష్మణ్, ఎల్ ఈ డి గిరి, ఎల్ ఈ డి రాహుల్, తదితరులు పాల్గొన్నారు. యూనియన్ గౌర సలహాదారులు రావు అండ్ రావు గ్రూప్ నుంచి వీడియో గ్రాఫర్ సభ్యులు, సంకూరి బుజ్జి గ్రూప్ నుంచి యూనియన్ సభ్యులు, అలాగే గుర్రం నాగబాబు ఫ్రెండ్స్ నుంచి కూడా కొంత మొత్తం సేకరించారు. సేకరించిన మొత్తం రూ 40,000లను పిల్లి రాజేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువు మరణం పై త్రీసభ్య కమిటీ విచారణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** ఇటీవల రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి లో జరిగిన శిశు మరణం పై త్రీ సభ్య కమిటీ గురువారం విచారణ జరిపింది. కమిటీ సభ్యులు డా. హేమంతి, డా. మోహన్ చంద్ర, డా. అనాల కుమార్ పాల్గొని బాధితుల నుండి వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత తల్లిదండ్రులు మాట్లాడుతూ తల్లి బిడ్డల వార్డులో ఈనెల 4వ తేదీన ఉదయం ఆల్కాట్ తోట కు చెందిన వాసవి దుర్గ రత్నం దత్త సాయి నిండు గర్భిణీని ఆసుపత్రి లో ఉదయం 10 గంటల సమయంలో ప్రసవం నిమిత్తం ప్రభుత్వాసుపత్రిలో చేర్చామని సాయంత్రం వరకు వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించి పంటించుకోకపోవడం వల్ల ఆ గర్భిణీకి తీవ్ర రక్తస్రావం జరిగిందన్నారు.

తల్లిదండ్రులుగా తాము ఈ విషయాన్ని వైద్యుల దృష్టికి తీసుకువెళ్లగా వారు ఆపరేషన్ థియేటర్ లోకి తీసుకు వెళ్లి సర్జరీ చేశారన్నారు. పుట్టిన బాబు చనిపోయారు అని చెప్పడంతో తాము కన్నీరు మున్నీరయ్యామని విచారణ కమిటీ ముందు విలపించారు.

వైద్యులు కాలయాపన చేయకుండా ఆపరేషన్ త్వరగా చేసి ఉంటే బాబు బ్రతికి ఉండే వాడని చెప్పారు. ఉదయం 10:30 గంటలకు చేరిన గర్భిణీ కి 2.30 కి ఆపరేషన్ చేయాలని వైద్యులు నిర్ధారించారని అయితే సాయంత్రం 6.10 వరకు ఆపరేషన్ జరగలేదన్నారు. వైద్యులు అలసత్వం కారణం గానే తల్లికి తీరని అన్యాయం జరిగిందని వివరించారు. దీనిపై విచారణ చేపట్టిన కమిటీ సమావేశంలో బాదితులు తమకు ఆన్యాయం జరిగిందని వాపోయారు. డా. హేమంతి బాధితులతో మాట్లాడుతూ ఇది వైద్యుల కావాలని ఎవరు ఇలా చేయరని, వైద్యం త్వరగా అందించారనీ చెప్పారు. విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి



తీసుకువెళ్తామని కమిటీ సభ్యులు బాధితులకు తెలిపారు. కాగా ఇటీవల తమకు ఆన్యాయం జరిగిందని గర్భిణి వాసవి దత్త సాయి తరఫున వారి తల్లిదండ్రులు ఈశ్వరరావు, కవిత ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్య ప్రభకు, అలాగే వైద్య ఆరోగ్య శాఖ

# శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి రాటమహోత్సవం



**ధవళేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** ఎర్రకొండ హైవే స్కూల్ దగ్గర శ్రీ కనకదుర్గ ఆధ్యాత్మిక పీఠం నందు అమ్మవారి రాట మహోత్సవాన్ని గురుభవాని రాజు ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గమ్మ కమిటీ సభ్యులు మరియు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుభవాని రాజు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చేనెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు దశమి మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతాయని, ఈ తొమ్మిది రోజులు కుంకుమ పూజలు, అర్చనలు కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతాయని తెలిపారు. అలాగే బోనాలు పండుగను ఘనంగా నిర్వహిస్తామని, అమ్మవారు ఊరేగింపుగా పురవిధుల గుండా ఉరేగింపుగా వెళ్తారని పేర్కొన్నారు. ఈ పండుగలను భక్తులందరూ సమిష్టిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. గ్రామ శ్రేయస్సు కోరి కుంకుమ పూజలు, బోనాలు, అమ్మవారి ఊరేగింపు పలు దైవిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా భక్త బృందం వారు మాట్లాడుతూ ఎంతో నియమ నిష్ఠలతో ఈ నవరాత్రి వేడుకలు జరుపుకున్న వారికి అమ్మవారి కృపా కటాక్షములు కలుగుతాయని అన్నారు. ఈ రాట మహోత్సవ కార్యక్రమంలో శీర సాయి లక్ష్మి, సూర్య ప్రభాకర్, బండి అర్జునరావు, బోదూరి రాంబాబు, మచ్చకర్ల అప్పారావు, లావేటి బురయ్య, సోమిరెడ్డి నాయుడు, కలగా రమణ, పేపులు రాము, ఎం వి బ్రహ్మం, దేవి శెట్టి దొరబాబు, గున్న సత్తిబాబు, సోమిరెడ్డి సత్తిబాబు, పిల్ల త్రినాథ్, ముమ్మడి తులసమ్మ, చొల్లంగి లక్ష్మి,, కసే గంగ, అప్పని కనక, బొడ్డేటి ధనలక్ష్మి, తేడ సోమేశ్వరి, లక్ష్మిరాజ్యం, పొగురి సంతోషి పాల్గొన్నారు.

# గిరిజన బాలికల పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న పురుష ఉపాధ్యాయులు






## అధికారుల నిర్లక్ష్యమే కారణం

## అంటున్న ఆదివాసి సంఘాలు

**వై రామవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** ఏజెన్సీలోని గిరిజన బాలికల పాఠశాలల్లో పురుష ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తూ వారి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న సంఘటనలు జరుగుచున్న, ఇది సంక్షేమాధికారుల నిర్లక్ష్యానికి కారణమని ఆదివాసీ సంఘాల ఆరోపిస్తున్నాయి.

నిబంధనల ప్రకారం ప్రతి బాలికల పాఠశాల, వసతి గృహాలలో మహిళా ఉపాధ్యాయులనె నియ మించాలన్నారు. కానీ రంపచోడవరం ఐటిడిఏ పరిధిలో ఉన్న ఏడు మండలాల్లో ప్రతి బాలికల పాఠశాలలో మహిళా, పురుష ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. గతంలో బాలికలపై పురుష ఉపాధ్యాయులు అసభ్యకరంగా ప్రవర్తించడం, లైంగికంగా వేధింపులకు గురి చేసిన సంఘటనలు అనేకం వెలుగులోనికి వచ్చాయని, అయినా సంక్షేమ అధికారుల నిర్లక్ష్య వైఖరి మాత్రం మారడం లేదని ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ లో గిరిజనేతర ఉపాధ్యాయులు ఉండడం బాలికల పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయుల ఉండాలని నిబంధన విధిస్తున్నారని తెలిపారు. కౌన్సిలింగ్ అనంతరం వారి అనునాయులకు అనుకున్న చోట పోస్టింగ్ ఇప్పించడంలో వీరి సఫలీకృతం అవుతున్నారని ఆరోపిస్తున్నారు. వీరి యొక్క కను సన్నలలోనే సంక్షేమ అధికారులు పనిచేస్తున్నారంటే వీరి యొక్క ప్రాబల్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. నిబంధనల ప్రకారం నైట్ స్టడీలు లేకపోయినా, నైట్ స్టడీలు వేస్తున్నారని వీటివల్ల అమాయక గిరిజన బాలికలు బలవుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇటీవల గంగవరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చుంద్రు రామకృష్ణ జూనియర్ కాలేజీ విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం అందరికీ తెలిసిందే అని అన్నారు. విచారణ అనంతరం సదరు ఉపాధ్యాయుడి ని సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందేనని తెలిపారు. ఇకనైనా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్,సంక్షేమ అధికారులు స్పందించి బాలికల పాఠశాలల్లో పనిచేస్తున్న పురుష ఉపాధ్యాయులను తక్షణమే తొలగించి ఎటువంటి అసభ్యకర సంఘటనలు బాలికలపై జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అంటున్నారు.

# సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 20:**సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి ఎంపీపీ పొనుకుమాటి శేషలత అధ్యక్షత వహించారు. తొలుత ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి విశ్వనాథ్ స్వాగత ఉపన్యాసం చేశారు. అనంతరం ఎంపీపీ శేషలత మండల పరిషత్ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్షించారు. వ్యవసాయ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతుల అందరిని నమోదు చేశామని తెలిపారు. నెలాఖరులోగా పంట నష్ట పరిహారం రైతులు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. నూరు శాతం ఈక్రాప్ నమోదు చేశామని ఉచితంగా పంటల భీమా అమలు చేస్తారని అక్టోబర్లో ఇన్సూరెన్స్ సొమ్ము కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు ఇన్పుట్ సబ్సిడీ గా 6800 ప్రభుత్వం అందజేస్తుందని ప్రసాద్ వివరించారు జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు మాట్లాడుతూ ఇతర దేశాల్లో ఉండి ఇక్కడ పొలం ఉన్న వారి సంతకాలు కావాలంటున్నారని అది ఏవిధంగా సాధ్యమని ప్రశ్నించారు. ఖరీఫ్ ధాన్యం మద్దతు ధర క్వింటాలు 1725 రూపాయలుగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు ఇప్పటివరకు 7126 కౌలు కార్డులు అందజేశామని చెప్పారు. లైసెన్స్ ఉన్నవారు మాత్రమే ఎరువులు అమ్మాలని స్పష్టం చేశారు. 24, 25 తేదీల్లో ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టనున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం నియోజకవర్గం లో ఎక్కడైనా చేస్తున్నారా అని ఏవో ను ప్రశ్నించారు. జగన్నాధపురం రామన్నగూడెం చిన్న తాడేపల్లి తదితర గ్రామాల్లో సేంద్రియ వ్యవసాయం జరుగుతున్నట్లు తెలిపారు. నాడు నేడు పనులు మధ్యలో ఆగిపోయాయని దీనిపై సమాధానం చెప్పాలని జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు మండల విద్యాశాఖ అధికారి జ్యోతిని అడిగారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేయవద్దని ఒక దశలో జడ్పిటిసి ఆంజనేయులు వ్యాఖ్యానించారు. దీనిపై ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు పనులకు నిధులు విడుదల చేయకపోవడం పట్ల ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఇంగ్లీష్ మీడియం అన్నారు సీబీఎస్సీ అన్నారు ఏమైందని అన్నారు గ్రామాల్లో అభివృద్ధి లేదని రాష్ట్ర పాలసీని ఇక్కడ మాట్లాడడం సరికాదని ఎమ్మెల్యే హితువు పలికారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఇప్పటివరకు పాఠశాలలో బడిమానివేసిన పిల్లలు ఎంతమంది ఉన్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరి మారంపల్లి ఆరోళ్ల గ్రామాల్లో ఎప్పటికీ కరెంట్ లేదని లైన్మెన్లు నివాసం ఉండరని మాధవరం గ్రామంలో లైన్మెన్ ఉండకుండా వెళ్లిపోయాడని దీనిపై చర్యలు తీసుకుని త్వరితగతిన లైన్మెన్లను నియమించాలని ఆయన విద్యుత్ శాఖను ఆదేశించారు. ఎర్ర కాలువకు గండ్లు పడ్డాయని వాటిని పూడ్చడానికి అధికారులు ముందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణ శాఖ డి ఈ మాట్లాడుతూ గతంలో ఇల్లు నిర్మించుకుని బిల్లులు రా అనేటువంటి లబ్ధిదారులకు త్వరలో వారి ఖాతాలో నిధులు జమ చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించారని ప్రకటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాలని అధికారులు ఆయా గ్రామాల్లోని వెళ్ళినప్పుడు సర్పంచులకు సమాచారం ఇవ్వాలని వారిని కూడా భాగస్వాములను చేయాలని అన్నారు. ఐసిడిఎస్ శాఖపై సమీక్షిస్తూ ప్రభుత్వం ఇచ్చే నిధులు పిల్లలకు ఆహారం పెట్టడానికి సరిపోతున్నాయా అని ప్రశ్నించారు న్యాయమైన భోజనం విద్యార్థిని విద్యార్థులకు పెట్టాలని ఏవైనా లోపాలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కట్టా రంగబాబు, సూర్పని రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం





**జీలుగుమిల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** పోలవరంనియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కోరారు. శుక్రవారం పి.రాజవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజులలో ఎంతో అద్భుతమైన పాలన అందించి ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల మన్నలను పొందిన ప్రభుత్వమని కొనియాడారు. సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధి రెండు చేసి చూపించారని అన్నారు. ఈ వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన కొన్ని ముఖ్యమైన హామీలు పింఛన్లు పంపిణీ, మెగా డీఎస్సీ, మొదటి తారీకు నే ఉద్యోగులకు జీతాలు అందించడం వంటి కార్యక్రమాలు, వరదలు విపత్తులతో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణమే చేసిన సేవలను ప్రజలు కొనియాడుతున్నారని గుర్తు చేశారు. పోలవరం నియోజకవర్గంలో 6 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. తాను చేయబోయే అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, కొండపల్లి ప్రసాదు, నాలి శ్రీను, జాస్తి సత్యనారాయణ, ఉండవల్లి అరుణ్ కుమార్, రాజబాబు, పి రామారావు, పదం వెంకటకృష్ణ, బుడుపు టు చిరంజీవి ,తమన సాంబ , ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఎమ్మార్వో సందీప్ గౌడ్ అధికారులు నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏటీడబ్ల్యూఓ...రామ తులసి...





**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్20:**మండలంలో ఉన్న దామనపల్లి ఆశ్రమ బాలికల పాఠశాలను,పోతవరం ఆశ్రమ పాఠశాలను, ఏటిడబ్ల్యూఓ రామ తులసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా రికార్డులను, ఉపాధ్యాయుల హాజరును,లెసన్ ప్లాన్స్ క్షుణ్ణంగా పరిశీలించారు.తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థులకు ఏమైన సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్టోర్ రూమ్ ని తనిఖీ చేసి,వంటశాలను సందర్శించారు.విద్యార్థులకు మెనూ ప్రకారమే ఆహారం అందించాలని అన్నారు.రికార్డులు నమోదు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.ప్రధానోపాధ్యాయులు చంద్రకళ,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## యోగ ఆరోగ్యానికి దోహదపడుతుంది... విశ్వ మానవత వ్యవస్థాపకులు శ్రీనివాస్ చౌదరి....



**అనపర్తి, పెన్ పవర్,సెప్టెంబర్ 20.** ఆరోగ్యకరమైన జీవనానికి యోగా దోహదపడుతుందని విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాస్ చౌదరి అన్నారు. శుక్రవారం అనపర్తి మండలం మహేంద్రవాడలోని ఎంపీపీ యూపీ స్కూల్ విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే యోగ తప్పనిసరిగా చేయాలని తెలిపారు. సాత్విక ఆహారమే తీసుకోవాలని చెప్పారు.
ప్రకృతి సహజ పంటలు పండించుకోవాలి,మన పని మనం చేసుకుంటూ, వ్యవసాయం, మొక్కలు పెంచడం, సమాజ సేవ, యోగ సాధన ప్రతి విద్యార్థి జీవితంలో భాగం కావాలనీ ఆయన తెలిపారు. జీవన నైపుణ్యాలు అత్యవసరమన్నారు. మానవతా సంస్కార విద్యలో ఇవన్నీ నేర్పిస్తున్నామన్నారు. పిల్లలతో ఉదయం తప్పనిసరిగా ధ్యానం చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు బి . శేషు కుమార్, ఉపాధ్యాయులు జి. ముని రెడ్డి, తాడి గణపతి, కృపానందం తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యం క్రీడలు దోహదం పడతాయి..





**అనపర్తి, పెన్ పవర్ సెప్టెంబర్ 20.** మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యం పెంపొందించుకోవడానికి క్రీడలు దోహదం చేస్తాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనపర్తి బాయ్స్ హై స్కూల్ ఆంధ్రప్రదేశ్ గేమ్స్ ఫెడరేషన్, విద్యాశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీయడానికి క్రీడలు ఉపయోగపడతాయి అన్నారు. విద్యార్థులు పూర్తిగా చదువు, ఉపాధికి అంకితం కాకుండా విద్యార్థులు అన్ని రంగాలలోనూ రాణించాలని అన్నారు. క్రీడా స్ఫూర్తితో గెలుపోటములను సమానంగా స్వీకరించే వ్యక్తిత్వం అలవర్చుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల నుండి విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రెడ్డి తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు కొవ్వూరు శ్రీనివాసరెడ్డి ( దత్తుడు శ్రీను ) తమలపూడి సుధాకర్ రెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి కె. వెంకటరామారెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో యువత కీలకం.





## -ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :**యువతలో మార్పు తీసుకురావాలని తపన, సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞతతో కూడి సరైన విధానాలు ఉపయోగించడం ద్వారా భారతదేశ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో యువత పాత్ర కీలకం కానుందని ఎం. పి. దగ్గుబాటి పురందరేశ్వరి, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నన్నయ యూనివర్సిటీ ఆవరణలో జరిగిన యువజన ఉత్సవాలు 2024 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువత పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతి సురక్షితంగా యువత చేతిలో ఉందన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పం, తపన యువత లో ఉండాలన్నారు. ప్రపంచ దేశాల్లో 60% పైగా 35 ఏళ్లు లోపున ఉన్న యువ శక్తి మన ఆస్తి అన్నారు. నేడు ప్రపంచంలో ఆర్థిక శక్తిగా ఎదిగిన దేశాలు వృద్ధాప్య ఛాయలను కలిగి ఉండగా భారతదేశం ఒకటే భవిష్యత్తు అభివృద్ధికి కొలమానంగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో అత్యున్నత శిఖరాల్లో ఉంచేలాగా కృషి చేస్తున్నారు. గతంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారతదేశం నేడు ఐదవ స్థానానికి చేరుకుందని రాబోయే ఐదేళ్లలో మూడో స్థానానికి చేర్చే దిశలో ఆలోచన చేస్తున్నామన్నారు. దేశ జనాభాలో 50% పైగా ఉన్న మహిళల ను ప్రోత్సహించి వారికి సముచిత స్థానం కల్పించాల్సి ఉందన్నారు. మహిళలు రక్తహీనత, అనీమియా ఇతర అనారోగ్య కారణాల వలన బాధపడుతున్నారని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధి పథంలో నడపడంలో యువత కీలకమైన బాధ్యతలను స్వీకరించాలన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ యువతలో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నప్పుడే విజయాలు సాధ్యం అవుతాయని, సమిష్టిగా పనిచేసి విజయాలను సొంతం చేసుకోవాలి అన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన విధానంలో వినియోగించుకోవడం మనపై ఉన్న బాధ్యత అన్నారు. విజ్ఞతతో కూడి సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో వాటి ద్వారా ఒనగూరే ప్రయోజనం అందుబాటులోకి తీసుకుని రావడం లో యువత పాత్ర కీలకం అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వినూత్నమైన ఆలోచనలకు సృజనాత్మకత జోడించి ఆవిష్కరణ చేపట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారుశాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో యువత కీలకమైన పాత్రను చేపట్టాలన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడంలో యువశక్తి కీలకమన్నారు. రాజమండ్రి నగరంలో దామెర్ల రామారావు ఆర్టిగ్యాలరీ, రాళ్లబండి సుబ్బారావు మ్యూజియం, నేదునూరి గంగాధర్ గ్రంథాలయం వంటి ఎన్నో దర్శనీయ స్థలాలు ఉన్నాయనీ, వాటి గురించి యువత తెలుసుకుని, మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించటానికి తోడ్పడాల్సి ఉందన్నారు.సెట్ప్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ కే. శారద దేవి మాట్లాడుతూ, ఈ ఏడాది యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా, రాష్ట్ర దేశ స్థాయిలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఆవిష్కరణల నేపథ్యంలో యువజన దినోత్సవం నిర్వహించడం జరుగు తుందన్నారు. సాంస్కృతి కార్యక్రమాల విభాగంలో వ్యక్తిగత బృందాల కేటగిరిలో ఫ్లోక్ డ్యాన్స్ కేటగిరిలో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందినవారు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతారని, అక్కడి నుండి జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. గత ఏడాది నాసిక్లో జాతీయస్థాయి పోటీలను నిర్వహించారని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా సాంస్కృతిక రాజధానిగా గుర్తింపు కలిగి ఉన్నదని పెద్ద ఎత్తున ఇక్కడ యువత ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లాస్థాయి యువజన నాలుగు విభాగాలకు సంబంధించి నేపద్య విభాగం, సాంస్కృతిక విభాగం, జీవన నైపుణ్యం, యువకృతి విభాగాలకు సంబంధించి మొత్తం1369 పాల్గొనడం జరిగింది. నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వాలనతో తూర్పుగోదావరి జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు 2024 ను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ కమిషనర్, ఎండి, ఏపీ ఎస్ టి ఈ పి, కే .శారదా దేవి, కాకినాడ సీఈవో, సెట్ రాజ్ కె ఎస్ వి. కాశీ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే.





## పేదవాడికి పట్టెడు అన్నం పెట్టే ఆలోచన గొప్పది.

**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** స్థానిక మార్కెట్ వీధిలో గల అన్నా క్యాంటీన్ ను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన సత్య ప్రభకు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, నగర పంచాయతీ అధికారులు ఘనంగా స్వాగతించారు. అన్నా క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే, టికెట్ కౌంటర్ ను ప్రారంభించారు. ఆమె స్వయంగా అన్నా క్యాంటీన్ కు విచ్చేసిన ప్రజలకు భోజనం వడ్డించి, తోటి వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లో భోజనం శుచిగా, రుచిగా ఉందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేదలకు తక్కువ రేట్లకు పేదలకు భోజనం అందించిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. ప్రభుత్వాలు మారడంతో అన్నా క్యాంటీన్లు రద్దు చేయడం విచారకరం అన్నారు. 2024లో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మళ్ళీ అన్నా క్యాంటీన్ ను పునః ప్రారంభించడం జరిగిందన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే అల్పాహారం, 5 రూపాయలకే భోజనం అందించే ఈ పథకం పునః ప్రారంభం అవ్వడం సంతోషంగా ఉంది అన్నారు. పేదవారి కడుపు నింపే అన్న క్యాంటీన్ లు ప్రవేశ పెట్టిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జనసేన ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి, నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి, టిడిపి నాయకులు జ్యోతుల పెదబాబు, బ్యాంక్ రాజు, అలమండ చలమయ్య, మీసాల రాజు, బొదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి, బస్సా ప్రసాద్, ఎండగుండి నాగబాబు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు నగర పంచాయతీ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కి నోచుకోని సిద్ధాంతం స్మశానం వాటిక



**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** గత 20 సంవత్సరాలుగా పాలకుల నిర్లక్ష్యం కారణంగా సిద్ధాంతం స్మశానం అభివృద్ధికి నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురైందని సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి కప్పల రత్నరాజు, గ్రామ ప్రజలు విమర్శించారు. శు క్రవారం సిపిఎం ఆధ్వర్యంలో సిద్ధాంతం గ్రామం ఎనిమిదవ వార్డు సభ్యులు ఆకుల వీర్రాజు మరికొందరు గ్రామస్తులు కలసి స్మశానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వశిష్ట గోదావరి నదీ తీరంలో సిద్ధాంతం గ్రామ స్మశానం దక్షిణ కాశీగా పురాణాల రీత్యా గుర్తింపు పొందింది. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీ గాలిలో కలిసిపోయిందని రత్నరాజు అన్నారు. సిద్ధాంతం స్మశానం ఒక ఒక పెద్ద డంపింగ్ యార్డ్ గా తయారైందని , పందులకు కుక్కలకు నిలయంగా మారిందని చెబుతున్నారు. స్మశానానికి మృతులను తీసుకువచ్చిన వారికి కనీసం నిలుచోవడానికి నీడ లేకుండా ఉన్న భవనాన్ని పుల్లల కొట్టుకు ఆక్రమించారని, పిండ ప్రధానం చేసుకునే ప్రాంతంలో కుక్కలు సంచరిస్తూ, కొంతమంది పడుకుంటున్నారని తెలిపారు.స్మశానం అంతా పిచ్చి మొక్కలు మొలచి శవాలను ఖననం చేసుకునే వాతావరణం లేకుండా పోయిందన్నారు. కేశవ స్వామి ఆలయం ఆస్తులు ద్వారా,ఇసుక రేవు టోల్గేట్ ద్వారా వచ్చిన ఆదాయం లక్షలాది రూపాయలు బడ్జెట్ ఉన్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తుర న్నారు. ఇప్పటికైనా అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రజాప్రతినిధులు స్మశాన అభివృద్ధికి సహకరించి సిద్ధాంతం గ్రామ స్మశాన అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు కోరుతు న్నారు. జీవో నెంబర్ 1235 రు ప్రకారం ఎస్టీ, ఎస్సీ లకు ప్రత్యేక స్మశానం కేటాయించి అభివృద్ధి చేయాలని రత్నరాజు డిమాండ్ చేశారు.

# 22 మందికి ఉద్యోగ అవకాశాలు..



**అమలాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 20:**... స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల కు చెందిన 22 మంది విద్యార్థులకు ప్రముఖ దివిస్ ల్యాబ్ యాజమాన్యం ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కళాశాల కరస్పాండెంట్ కె.వి.ఆర్ నరసింహారావు తెలిపారు. ఎంపికైన ఉద్యోగులకు వార్షికోత్స వేతనం దాదాపు మూడు లక్షల నుండి నాలుగు లక్షల వరకు లభిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ కి మనోహర్ అభినందించారు. ఎంపికైన వారు విశాఖపట్నం. హైదరాబాద్ కేంద్రాలలో పని చేయవలసి ఉంటుంది. ఉద్యోగాలు సాధించిన వారిని కళాశాల ఏవో కరాటం ప్రవీణ్. కే శ్రావణ్ దిలీప్ వై వరప్రసాద్. మల్లిపూడి విజయలక్ష్మి. ఎం సూర్య కుమారి. శ్రీనివాస్ హేమ విజేత. శ్రీ లక్ష్మి.సంసోన్ జాన్ పాల్.వెంకటేష్. వాణి. కడలిస్నేహిత. దివ్య. అభినందించారు

## గణేష్ ఉత్సవ మండపాల్లో భారీ అన్నదాన కార్యక్రమాలు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** పట్టణంలో వీధి వీధిన గణేష్ ఉత్సవ మండపాల్లో భారీ అన్న సమారాధన కార్యక్రమాలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్నాయి. స్థానిక తోట వీధిలో శుక్రవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఏలేశ్వరంలో భారీ 30 విగ్రహాలు బుధ, గురువారాల్లో ఘనంగా శోభా యాత్ర వైభవంగా నిర్వహించి గణేష్ నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేశారు. పాత బస్టాండ్ వద్ద శ్రీ లక్ష్మీ గణపతి ట్యాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 6000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే వెంకట సూర్య థియేటర్ వద్ద, కాలేజీ రోడ్లో కాలేజీ వద్ద, రామాలయం వద్ద ఏర్పాటుచేసిన శ్రీ వరసిద్ధి వినాయకుని మండపం వద్ద, తోట వీధి సతివాడ వారి వీధిలో భారీ అన్న సమారాధన కార్యక్రమాల నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి విగ్నేశ్వరుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## నియామక పత్రాలు అందజేత



**కాజులూరు,పెన్‌పవర్,సెప్టెంబర్20:** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం విఎస్ఎం కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం హాజరై మల్టీ నేషనల్ కంపెనీల్లో అర్హత సాధించిన వారికి నియామక పత్రాలు అందజేశారు.జాబ్ మేళాలో కియా మోటర్స్,ఎస్బిఐ క్వెష్ క్రాప్,యాక్సిస్ బ్యాంక్ తదితర కంపెనీలకు సంబంధించి ఇంటర్వ్యూలు ఇంటర్వ్యూలు జరిగాయి.జాబ్ మేళాకు 800 మంది హాజరు కాగా,102 మంది అభ్యర్థులు ఈ మూడు కంపెనీల్లో అర్హత సాధించడంతో ఆ అభ్యర్థులందరికీ వాసంశెట్టి సత్యం నియామక పత్రాలను అందజేసి,వారిని అభినందించారు.

## కళాకారులను ప్రోత్సహించేందుకే స్టూడియో ఏర్పాటు

### సూర్య ప్రొడక్షన్స్ కామెడీ కింగ్స్ స్టూడియో ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల, మాజీ ఎంపి మార్గాని భరత్





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :**ప్రతిభ ఉన్నప్పటికీ ప్రోత్సాహం లేక కళాకారులు మరుగున పడిపోతున్నారని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ కోలమూరు గ్రామంలో టిక్ టాక్ స్టార్ సూరిబాబు ఆధ్వర్యంలో సూర్యా ప్రొడక్షన్స్ కామెడీ కింగ్స్ సినిమా స్టూడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ప్రతిభ ఉన్న కళాకారులు ఎందరో ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం లేక మరుగున పడిపోతున్నారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమహేంద్రవరంలో మొట్టమొదటిగా నిడమర్తి సూర్యనారాయణ దుర్గ సినీ స్టూడియో ప్రారంభించారని తెలిపారు. రాజమండ్రి పరిసర ప్రాంతాలు గోదావరి అందాలతో సినిమా తీసి ఎందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. సినిమా దర్శకులు రాఘవేంద్రరావు, బాపు, దాసరి నారాయణరావు వంటి ప్రముఖులు గోదావరి అందాలతో అనేక చిత్రాలు తీశారని వివరించారు. సూర్య ప్రొడక్షన్స్ పై ఏర్పాటు చేసిన సినిమా స్టూడియోను కళాకారులు వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రా మాట్లాడుతూ కళాకారులను వెన్నుతట్టి ప్రోత్సహించేందుకు మద్దు సతీష్ వంటి వారు ఫిలిం స్టూడియో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సినిమా స్టూడియో సీరియల్స్ షార్ట్ ఫిలిమ్స్ తీసుకునేందుకు దోహదపడుతుందని అన్నారు. జిల్లాకు చెందిన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సినిమా షూటింగులు నిర్వహించుకునేందుకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలి అన్నారు. మద్రాసు నుంచి సినీ పరిశ్రమ హైదరాబాద్కు తరలించినట్లే హైదరాబాదు నుంచి సినీ పరిశ్రమను ప్రస్తుతం రాజమండ్రి వైజాగ్ ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూర్య ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సినిమా స్టూడియో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సినిమా స్టూడియో అధినేత టిక్ టాక్ స్టార్ సూరిబాబు మాట్లాడుతూ ఎందరో కళాకారులు ప్రోత్సాహం లేక వెనకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్టూడియో ఏర్పాటు చేయడం వల్ల కళాకారులకు ప్రోత్సాహంతో పాటు వారిలో నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సినిమా స్టూడియోలో షార్ట్ ఫిలిం లు తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది సూరిబాబు, (టిక్ టాక్ సూరి), కర్రి వీర వెంకట రెడ్డి(గోల్డ్ రెడ్డి), సతీష్, అరుణ చౌదరి, కుమారి, లక్ష్మి, నాగదేవి, బుజ్జి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్ పవర్ ఎఫెక్ట్

### సచివాలయాలకు విద్యుత్ సరఫరా లేకపోవడమే సమస్య

**వై రామవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 20 :**మండలంలో కొన్ని సచివాలయాలలో నేటికీ విద్యుత్ సరఫరా లేదని, దీని కారణంగా వాటిని ఉపయోగించడం లేదని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు. పాత పంచాయితీ భవనం లోనే సచివాలయం నిర్వహణ అనే శీర్షికన పెన్ పవర్ దినపత్రికలో శుక్రం వారం వెలువడిన కథనంపై ఎంపీడీవో స్పందించారు. మండలంలో దాలిపాడు, కోట,ఎర్రం రెడ్డిపాలెం సచివాలయాలకు విద్యుత్ సరఫరా లేదని తెలిపారు. సంబంధిత గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి వెంటనే పనులు పూర్తి చేయించాలని ఆదేశించామని తెలిపారు. సదరు కాంట్రాక్టర్ ప్రతిసారి రెండు మూడు రోజుల్లో విద్యుత సరఫరా చేస్తున్నామని అంటున్నారే తప్ప చేయించడం లేదని అంటున్నారని తెలిపారు. త్వరలో విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేయించడంజరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

# గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం





## అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే పితాని

**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 20:**కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని, రానున్న ఆరు నెలల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతామని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పెనుగొండ పంచాయతీ వద్ద కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" లోగో ను పితాని ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వంగా రాబోయే రోజుల్లో మరింత పేరు తెచ్చుకుంటుందని అన్నారు. అనంతరం ప్రజల నుండి ప్రజా వేదిక ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం పితాని మాట్లాడుతూ పెనుగొండ గ్రామపంచాయతీని మోడల్ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని అన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు పంపిణీ, నిరుద్యోగులకు మెగాడీఎస్సీ, ధాన్యం కొనుగోలు పెండింగ్ బకాయిలు చెల్లింపు, వరద బాధితులకు ఆర్థిక సహాయం, దీపావళి నుండి మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు చేరువుగా ఉంటూ ఇది మంచి ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందిందని అన్నారు. గ్రామపంచాయతీల నిధులు విధులు ఇచ్చి గౌరవించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మల్లుల లక్ష్మీనారాయణ, ప్రముఖ వైద్యులు కలిదిండి రామచంద్ర రాజు, సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం.






## సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు, ఎంపీ హరీష్ మధూర్.



**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 20:** షెడ్యూల్డ్ కులాలు తెగల అట్రాసిటీ కింద నమోదైన కేసులు సత్వరమే పరిష్కరించి తగు న్యాయం చేకూర్చే దిశగా రెవెన్యూ, పోలీస్ న్యాయవ్యవస్థలు కృషి చేయాలని స్థానిక పార్ల మెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ సూచిం చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి పౌర హక్కుల రక్షణ ఎస్సీ ఎస్టీ దురాగతాల నివారణ చట్టం అమలుపై ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా, సమాజంలో ఎస్సీ ఎస్టీ లపై దాడులు జరగకుం డా చూడాల్సిన బాధ్యత చట్టాల పట్ల అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నిర్దేశిత సమయం 60 రోజులలో చార్జి సీట్లు దాఖలు చేయాలని ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టులలో కేసుల సత్వర పరిష్కారం కొరకు ఎటువంటి జాప్యం జరగ కుండా జాగ్రత్తలు వహిం చాలన్నారు. కేసుల సత్వర విచారణకు అవసరమైన ధ్రువ పత్రాలు ఎప్పటికప్పుడు తహశీల్దార్లు జారీ చేయా లన్నారు. నిజమైన బాధితులకు న్యాయం జరిగినప్పుడే చట్టం యొక్క ఉద్దేశం నెరవే రుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, రక్షణ కొరకు ఏర్పాటైన చట్టాల పటిష్ట అమలుకు పోలీస్, న్యాయ రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు. గతంలో జరిగిన కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను, ఈ త్రైమాస కాలంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ, బాధితులకు పరిహారాల పంపిణీ పురోగతిని సమీక్షించి పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి అనుగుణంగా ఏర్పాటు కాబడిన ఎస్సీ ఎస్టీ ప్రత్యేక చట్టాలను అధికారులు పటిష్టంగా అమలు చేయాలన్నారు. స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనం దరావు మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ అట్రాసిటీ కేసులలో ఎఫ్ఐఆర్, చార్జిసీటు నమోదు ప్రస్తుత స్థితిగతులు పురోగతి అంశాల నివేదికలను ఇకపై నియోజకవర్గాల వారీగా రూపొందించి ముందుగా సంబంధిత ఎమ్మెల్యేలకు తెలియజేయాలని తదుపరి ఆ యొక్క కేసుల పట్ల వివరాలు తమకు కూడా తెలిసే అవకాశాలు ఉంటాయని తెలిపారు. తప్పుడు కేసులు విషయంలో ఏయే కారణాలు చేత ఆయా కేసులను తిరస్కరించారో కూడా తెలియజేయాలని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు పరిహారం ఉపాధి కల్పన విష యం లో జాప్యం జరగకుండా చట్టాన్ని పటిష్టంగా అమ లు చేయాలన్నారు. శాంతియుతమైన సామరస్యమైన పౌర జీవనాన్ని పెంపొందిం చేందుకు ఈ చట్టాల గురించి అన్ని వర్గాల ప్రజలకు సమగ్రమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ఆర్థిక సామాజిక రంగాలలో సమాన అవకాశాలను పొందేందుకు సామాజిక న్యాయం అందించేందుకు అగ్రవర్ణాల అత్యాచారాల నుండి రక్షణ పొందేందు కు ఈ చట్టం రూపొందించబడిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుల విచారణ వేగ వంతం చేసి బాధితులకు సత్వర న్యాయం, నష్ట పరిహారాలను అందించా లన్నారు. దోషులకు తప్పనిసరిగా శిక్ష పడా లని, అలాగే ప్రేరేపిత కేసులతో చట్టం దురు పయోగం కాకుండా చూడాలన్నారు. లక్షిత వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, అదే స్ఫూర్తితో విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ప్రయోజనక రమైన, నిర్మాణాత్మకమైన సూచనలు, సమీక్షలతో ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ, హక్కుల పరిరక్షణ కొరకు పనిచేయాలన్నారు.ఎస్సీ, ఎస్టీ కేసుల పరిశోధన విచారణ ప్రగతి, విచార ణ, కోర్టు కేసులలో కన్విక్షన్, బాధితులకు పరిహారం అంశాలపై పోలీస్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున మంజూరు చేస్తూ జీవనోపాదులు మెరుగుదలకు అంకితభావంతో కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ రెవెన్యూ అధికారులు డివిజన్ల వారీగా కేసు నెంబర్ల వారీగా ఎఫ్ఐఆర్ నమోదు, చార్జిషీట్ నమోదు నష్టపరిహారాలు చెల్లింపు, కేసు స్థితిగ తులు న్యాయస్థానాలలో పురోగతి అంశాలపై సమీక్షించారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కా రానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ వి ఆర్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వ ర్లు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి పి జ్యోతిలక్ష్మి దేవి, ఆర్డీవో లు జి కేశవ ర్ధన్ రెడ్డి, ఎస్ సుధా సాగర్, జె వి వి సత్యనా రాయణ, డీఎస్పీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు.






**ముమ్మిడివరం, పెన్ పవర్ సెప్టెంబర్ 20:**ఇది మంచి ప్రభుత్వం అంటూ శుక్రవారం నాడు కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలపై ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం మండలం సిహెచ్ గున్నేపల్లి, తాళ్లరేవు మండలం జార్జిపేట గ్రామాలలో ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు )లాంచనంగా ప్రారంభించారు. ముందుగా సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రగతిని వివరించారు. మెగా డిఎస్సీ, అన్నా క్యాంటీన్ , పించన్ల పెంపు, లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు , 1వ తేదీనే పించన్లు మరియు వరదలలో సమయంలో చేసిన సహాయక చర్యలు, ఆర్థిక సహాయం వంటి మంచి కార్యక్రమాలు చేసారు . త్వరలో ఒక్కొక్క హామీ అమలు దిశగా ముందడుగు చేస్తుందని అన్నారు. దీపావళికి హామీ ఇచ్చిన ఉచిత గ్యాస్ సైలెండరు పధకాన్ని ప్రారభించనున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షళకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సంక్షోభం లోను సంక్షేమం సాధించి మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలచేత అనిపించుకుందని దాట్ల సుబ్బరాజు గారు అన్నారు. అనంతరం ఇటింటికి తిరుగుతూ ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన మంచిని కరపత్రాలు పంచి వారికి వివరించడం జరిగింది.

# మంచి ప్రజా ప్రతినిధి బొలిశెట్టి

## ఎమ్మెల్సీ వంక ఉవాచ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 20:**మంచి ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ అన్నారు. తాడేపల్లిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ వంక మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే చాలాకాలంగా తెలుసన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి పనిచేయాలన్నారు మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశంలో లేవనెత్తి అంశాలు నమోదు చేసుకుని వాటి నివేదికను ఎంపీటీసీలకు అందజేయాలన్నారు. 2029 వరకు తాను ఎమ్మెల్సీగా ఉంటానన్నారు. తనకు కేటాయించి నిధులు మండల అభివృద్ధికి కేటాయిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాలు తెలిపారు. పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని సర్పంచులకు అధికారం లేవని తెలిపారు జగన్ కాలనీలో కూడా కనీస సౌకర్యాలు లేవని విమర్శించారు గ్రామానికి సంబంధం లేకుండా కాలనీ నిర్మించారని తెలిపారు పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు కేటాయించారని సర్పంచికి గౌరవం ఇచ్చిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు ప్రజా సేవకులుగా ఉండాలని వాలంటీర్ వ్యవస్థ వల్ల అన్ని ప్రభుత్వ శాఖలు నిర్వీర్యమైపోయాయని తెలిపారు మాజీ జడ్పీ చైర్మన్ బాపిరాజు పదవిలో ఉండగా అన్ని పంచాయతీలకు సౌకర్యాలు కల్పించారని తెలిపారు సర్పంచులు ఎంపీటీసీలు మరల అధికారం పొందడానికి పనిచేయాలని కోరారు తాను కౌన్సిలర్ గా మున్సిపల్ చైర్మన్ గా ఎమ్మెల్యే స్థాయికి ఎదిగానని తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం అప్ ల్యాండ్ డెల్టా కలిసి ఉండటంవల్ల నిధులు కేటాయింపులో వ్యత్యాసం వస్తోందని తెలిపారు. ఎర్ర కాలువకు గండ్లు పడిన అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇంకా పాత పరిస్థితుల నుండి బయటకు రాలేదని వారు తీరు మార్చుకోకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ప్రభుత్వం అభివృద్ధిని పరిగెత్తిస్తుంది



**పెనుమంట్ర, పెన్ పవర్,సెప్టెంబర్-20:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిని పరిగెత్తిస్తుందని బట్లమగుటూరు సర్పంచ్ బయ్యే సుగుణమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద 100 రోజుల పరిపాలనకు గాను "ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుగుణమ్మ కరపత్రాలు పంపిణీ అనంతరం మాట్లాడుతూ గత ఎన్నడూ లేని విధంగా కేవలం కూటమి ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలోనే ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయి అన్నారు. ఎం పీ డీ వో పద్మజ మాట్లాడుతూ ప్రభుత్వ 100 రోజుల పాలనలో చేసిన అభివృద్ధి పథకాలు పెన్షన్లు పెంపు, అన్న క్యాంటీన్లు రైతుల బకాయిలు చెల్లింపు,మెగా డీఎస్సీ, విజయవాడను ముంచిన బుడమేరు ముంపు బాధితులకు ఆదుకున్న తీరు గురించి ప్రజలకు వివరించారు. మండల తెలుగుదేశం నాయకులు బుల్లి రామిరెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కేంద్రం నుంచి పంచాయతీకి నిధులు వేస్తే వెంటనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ డబ్బులు పంచాయతీ నుంచి దారి మళ్లించే వారిని పంచాయతీ సర్పంచుల వ్యవస్థను నాశనం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీపతి రాజు, సెక్రటరీ సుబ్బలక్ష్మి, పంచాయతీ వార్డు మెంబర్స్ తెలుగుదేశం అధ్యక్షులు జంగం చిట్టియ, జనసేన అధ్యక్షులు బయ్యే బాలాజీ, బిజెపి అధ్యక్షులు పేర్రాజు, తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి గంటా శ్రీను, నాయకులు జక్కం శెట్టి శ్రీను, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 1లక్ష 42 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావుకు అందజేసిన గంటా కృష్ణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 20:**జనసేన పార్టీ తాళ్లపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ ద్వారా విజయవాడ వరద భాధితులకు కలెక్ట్ చేసిన 1 లక్షా 42 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకి అందజేయడమైనది. ఈ సందర్భంగా గంటా కృష్ణ మాట్లాడుతూ తాడిపూడి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు నా పిలుపు మేరకు వరద బాధితులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాల జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కూడా వరద బాధితులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. వీరందరికీ పార్టీ తరపున, నా తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. గంటా కృష్ణ రూ.25,000,బత్తుల సూర్యచంద్రరావు రూ.5000, గొంతు విష్ణు రూ.10,000, ఆటపాకల శ్రీనివాస్ రూ.5000, గర్రే వెంకన్న దొర రూ.5000, యాంౘ్ర వెంకటేశ్వరరావు రూ.5000 నామా గంగాజలం రూ.5000, తిరుమలశెట్టి రామమూర్తి రూ.5000, వర్రే మణికంఠ రూ.5000, సత్యదేవ అండ్ మహాదేవ ట్రైల్స్ రూ.5000, గంటా కృష్ణ ఒకానొక స్నేహితుడు రూ.10,000 తదితరులు వరద బాధితులకు ఆర్థిక సాయం దాతృత్వం చాటుకున్నారు. అదేవిధంగా మండలంలోని జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కాకర్ల సురేష్ రూ.5000, అవుదు కృష్ణ రూ.5000, అయితం మణికంఠ రూ.5000, బరిగంటి శ్రీను రూ.5000, దేవన సత్యనారాయణ రూ.15,000, నామన చిన్న బూరయ్య రూ.5000, ఏసులంక తాతారావు రూ.5000 తదితరులు వరద బాధితులకు ఆర్థిక సాయం చేసి దాతృత్వం చాటుకున్నారు.

## జీవామృతం తయారీ,ఉపయోగాలు



**వై రామవరం, పెన్ పవర్,సెప్టెంబర్ 20:** రైతులకు జీవామృతం తయారీ విధానం దాని ఉపయోగాలను బండి గడ్డ గ్రామస్తులకు శుక్రవారం వ్యవసాయ అధికారులు వివరించారు. ప్రకృతి వ్యవసాయం నార్త్ కోస్టల్ రీజియన్ అధికారులు ప్రకాష్,హేమ సుందర్ క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సందర్శనలో భాగంగా గులి రాగి పంటలు, ఏటీఎం మోడల్స్, ఏ గ్రేడ్ మోడల్స్ పర్యవేక్షణ జరిగిందని తెలిపారు. జీవామృతం తయారీ, ఉపయోగాలు, జిల్లేడు ద్రావణం తయారీ, ఉపయోగాలు రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఈ ఫీల్డ్ సందర్శన కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఉషారాణి, డిఎల్ఎంపి శ్రీనివాస్, మండల ఇన్చార్జి రామాంజనేయులు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా గణేష్ నిమజ్జనం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా స్థానిక సింహ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమం కనులపండువగా నిర్వహించారు. తీన్మార్ డబ్బులు, బుట్ట బొమ్మలు, విచిత్ర వేషాధారణ, డిజె సౌండ్లతో గ్రామ ఉత్సవం ఘనంగా జరిగింది. తొలుత గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, ఉప సర్పంచ్ ప్రసాద్ రెడ్డి,జనసేన నాయకులు కర్రీ లక్ష్మణ రెడ్డి, కొనకల్ల హరినాథ్, వైసీపీ నాయకులు నల్లమిల్లి విజయ్ ఆనంద్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎస్సీ కాలనీలో 20 ఏళ్లగా గణేష్ ఉత్సవాలు సింహ యూత్ నిర్వహించడం హర్షణీయమన్నారు. స్వామి వారి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని దేవుని ప్రార్థించారు. శ్రీనివాసరాజు మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింహం యూత్ మారిశెట్టి తారక రామాంజనేయులు, అలమండ రణదీర్ సింహ, బర్రె వంశీ, కొల్లి అంజి, అలమండ సమరసింహ, దుర్గారెడ్డి, పట్నాల రమణ తదితరులు ఉన్నారు. అర్చకులు ఏలూరి జగదీష్ స్వామివారికి నిత్య పూజలు నిర్వహించారు.

## వెంటనే జీతాలు చెలించాలి.కొండేటి





**పి గన్నవరం. పెన్ పవర్ సెప్టెంబర్ 20:**... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం లో ఉన్న ఎన్ వి ఎన్ జే ఆర్ మరియు ఆర్ వి ఆర్ డిగ్రీ కళాశాల యాజమాన్యం గత ఐదు ఆరు నెలలుగా లెక్చలర్లకు జీతాలు ఇవ్వకుండా వాయిదాలు వేస్తున్నారని, జీతాలు ఇవ్వమని గట్టిగా అడిగితే మీ ఉద్యోగాలు తీసివేస్తామని, కేసులు పెడతామని బెదిరిస్తున్నారని, పది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ఇప్పటివరకు యాజమాన్యం పట్టించుకోలేదని లెక్చలర్లు అన్నారు. లెక్చరర్లు చేస్తున్న నిరాహార దీక్షకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు మద్దతు తెలిపారు. యాజమాన్యం వెంటనే వీళ్ళ సమస్యను పరిష్కరించాలని అన్నారు ,లేనిపక్షంలో సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని అన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, ఏఐసీసీ మెంబర్ యార్లగడ్డ రవీంద్ర ,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు దేశనీడి భాస్కరరావు, తోటే ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** ప్రతీ ఒక్కరూ తమ ఇళ్ళతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ అన్నారు. స్వచ్ఛతే హే సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం స్థానిక అయోధ్య రామపురంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల స్వచ్ఛత టీం, ఎకో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతకు ఎంత ప్రాధాన్యతనిస్తారో పరిసరాల పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చినప్పుడు ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. గోవిందు, ఏ.ఎల్.వి కుమారి, కె. శ్రీనివాస్, సిహెచ్ భద్ర, కె. శేషారత్నం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధమయ్యే రీతిలో విద్యా బోధన జరగాలి

### ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం





**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 20 :** ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యే వరకు విద్యార్థులకు విద్యను బోధించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం రంపచోడవరం మండలం బూసిగూడెంలో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది. ముందుగా వివిధ తరగతులకు సంబంధించిన క్లాస్ రూములలో ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ విద్యార్థులకు విద్యను ఏ విధంగా బోధించుచున్నది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సిలబస్ పూర్తి చేసి విద్యార్థులకు అర్థమైంది లేనిది తెలుసుకొని ఒకటికి రెండుసార్లు విద్యార్థులకు విద్యను బోధించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం మెనూ అమలు చేయాలని అదేవిధంగా ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది. ఎంతమంది విద్యార్థులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి సబ్ కలెక్టర్ ఆరా తీశారు. టెన్త్ క్లాసులో మంచి మార్కులతో పాస్ అయ్యి ట్రిబుల్ ఐటీ లో ఇంజనీరింగ్ సీటు వచ్చే విధంగా అదేవిధంగా సివిల్ సర్వీసులో సివిల్ సర్వీస్ పోస్టు సంపాదించుకునే విధంగా విద్యార్థులు బాగా చదవాలని ఏజెన్సీకి మంచి పేరు తీసుకురావాలని ప్రాజెక్ట్ అధికారి సబ్ కలెక్టర్ వారు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ప్రాజెక్ట్ అధికారి వెంట ప్రధానోపాధ్యాయులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం విజయవంతం



**వి.ఆర్.పురం పెన్.పవర్. సెప్టెంబర్.20** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,ఆదేశాల మేరకురంపచోడవరం నియోజకవర్గం ఎం.ఎల్.ఎ.మిరియాల శిరీషా దేవి సూచనల మేరకు మండలంలోని చిన్నమట్టపల్లి పంచాయితీ పరిధిలోని,చిన్నమట్టపల్లి గ్రామంలో శుక్రవారం మండల జడ్.పి.టి.సి.వాళ్ల రంగారెడ్డి,వెలుగు ఎ.పి.ఎం.కిషోర్,బాబు,పంచాయితీ, సెక్రటరీ,మండల టి.డి.పి.నాయకులు,ప్రభుత్వ అధికారులు ద్వారా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులలో సాధించిన సంక్షేమం, అభివృది.గురించి,పథకాలు అమలు జరిగినవి,గురించి ప్రజలకు వివరించారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ, పదహారువేల నాలుగువందల ముప్పైఏడు,ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయడం,పెన్షన్,ఒకేసారి వెయ్యిరూపాయలు పెంచి,నాలుగు వేలరూపాయిలు పెన్షన్,ఇవ్వడం జరిగింది. మొదటి నెల ఒక్కొక్కరికి ఏడు వేలరూపాయలు పంపిణీ చేశారని,తెలిపారు.మన రాష్ట్రంలో65.18 లక్షల మందికి గృహాలకు వెళ్లి 4.408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమం అంటూ ప్రజలకు వివరంచారు. ప్రతి నెల ఒకటో తారీఖున నగదు,1674.47 కోట్లు,వరిధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి,అన్నదాతలను ఆదుకుంటున్నాము.స్థానిక సంస్థలకు1452 కోట్లరూపాయలు పంచాయితీలకు,కూడా నిధులు కేటాయించామని, అన్నారు.ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్,ను రద్దుచేసి ప్రజల ఆస్తులను భద్రత కల్పించడం జరిగిందని, ఐదురూపాయలకే ప్రజలకు బోజనం పెట్టేందుకు నూటడబై ఐదు,అన్న క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందని,: విజయవాడ,వరదలు రావడంతో పది రోజులు అక్కడ ఉండి నిత్యవసర సరుకులు,తోపాటు అన్ని విదాలుగా ప్రజలను ఆదుకున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,అన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు,జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి,మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు, అరకు పార్లమెంట్ రైతు విభాగ కార్యదర్శి కోట్ల బాలయ్య, బూత్ కన్వీనర్ రేవు సింహాచలం,వెలుగు ఎ.పి.ఎం.కిషోర్,బాబు,గ్రామ సెక్రెటరీ,సచివాలయం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్ సెలక్షన్స్‌కు 250 మంది హాజరు





**కాజులూరు,పెన్‌పవర్,సెప్టెంబర్20:** కాజులూరు మండల స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ శుక్రవారం గొల్లపాలెం హై స్కూల్ లో నిర్వహించగా 250 మంది హాజరైనట్లు ఎంఈవో -1 డేవిడ్ మీడియాకు తెలిపారు.బాలురు విభాగం సెలక్షన్స్ లో మండలంలో ఉన్నత పాఠశాల నుంచి క్రాడాకారులు హాజరయ్యారు.ఖోఖో ,కబడ్డీ,వాలీబాల్,షటిల్,యోగా, అథ్లెటిక్స్,చెస్‌లో సెలెక్ట్ అయిన బాలురు సోమవారం రామచంద్రపురం లో జరిగే నియోజకవర్గ సెలక్షన్‌లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2జాన్,హెచ్ఎం సుశీలామణి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొలిశెట్టి సత్యం, నున్న కాశీ, దేగల సతీష్, అంగర శ్రీను,కృష్ణ, వడ్డి శ్రీను, కోట వెంకటేశ్వరరావు, మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ జిజిఆర్ఎస్ కౌర్, తాళ్లరేవు జోన్ సెక్రెటరీ గోవింద్, స్టాఫ్ సెక్రెటరీ పి.సత్యనారాయణ,పీడీ జి.సునీల్‌కుమార్,మండల పీడీలు,తదితరు పాల్గొన్నారు. గొల్లపాలెం స్కూల్ కి సంబంధించి కోట వెంకటేశ్వర రావు 25 జతల స్పోర్ట్స్ డ్రెస్ లు,నున్న కాశీ విశ్వనాథ్ 25 జతల స్పోర్ట్స్ డ్రెస్ లు,వడ్డి శ్రీను ఒక బీరువా, దేగల సతీష్ ఒక బీరువా, రిటైర్డు టీచర్ డివిఎస్ శంకర మణి ఒక బీరువా బహుకరించినట్లు హెచ్ఎం సుశీల తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి పాలనకు వంద రోజులు పూర్తయిన సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమం మండల పరిధిలోని వడ్లమూరు గ్రామంలో శుక్రవారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా సచివాలయ, ఇతర శాఖల ప్రభుత్వ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, తీసుకున్న ప్రజాహిత నిర్ణయాల గురించి ప్రజలకు వివరించారు. తర్వాత గ్రామంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించి జనం నుంచి వినతులు స్వీకరించి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయాన్ని సొంతం చేసుకుని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ పాలనకు నేటితో వంద రోజులు పూర్తి అయ్యాయని, ఈ వంద రోజుల పాలనలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కొటిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ఈ కొద్దిరోజుల్లోనే ప్రభుత్వం చేపట్టిందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మధ్య సమతూకం పాటిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు సాధించడం ద్వారా రాజధాని వంటి కొన్ని కీలక కార్యక్రమాలు పూర్తి కాగలవన్న నమ్మకాన్ని ప్రజలకు కలిగించిందన్నారు. కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే ప్రయత్నం చేస్తూనే, సామాన్యులు, బాధితులకు ఉన్నంతలో ఉపశమనం కలిగించడానికి కూటమి ప్రభుత్వం తొలి వంద రోజుల్లో గట్టి ప్రయత్నం చేసిందని, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం మొదటి నెలలోనే పేదల పింఛన్ ను ఒకేసారి రూ. వెయ్యి పెంచి రూ. నాలుగు వేలు చేయడం జరిగిందని, అంతేకాకుండా మూడు నెలల బకాయి కలిపి ఒకేసారి రూ. ఏడు వేలు అందజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు కూడా చాలాకాలం తర్వాత మొదటి తేదీనే జీతాలు అందడం మొదలైందని, అలాగే అధికారంలోకి వచ్చిన రెండో నెలలో అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించి పేదవాడి ఆకలిని తీర్చిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం పాలనలో ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించలేదని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహణకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. భూ బకాసురులకు అండగా ఉండేందుకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో నిజమైన భూ యజమానులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, భూములపై వారికి హక్కులు ఉండవని, ఈ చట్టాన్ని తాము రద్దు చేస్తామని కురుపాంలో జరిగిన ఎన్నికల సభలో చంద్రబాబు ప్రకటించారని, ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), భారతీయ జనతా పార్టీ పెద్దాపురం నియోజకవర్గ కన్వీనర్ విత్తనాల వెంకటరమణ, ఎంపీపీ పెంకే సత్యవతి, ఉద్యానశాఖాధికారిణి నూనె సుజాత, వెలుగు ఏపీఎం సూర్యనారాయణ, తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు దేవళ్ళ సతీష్, మోదుకూరి ఆదినారాయణమూర్తి, పాలచర్ల బుజ్జి, కె. వెంకట శ్రీనివాసరావు (కోటి), కాకినాడ రామారావు, తిరుపతి సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు కందుల విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# శారీరక, మానసిక వికాసానికి క్రీడలు దోహదం





### ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పట్టణ పరిధిలోని స్థానిక రామారావుపేటలో గల శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో జరగనున్న సిబియస్ఇ క్లస్టర్ %-% 7 టేబుల్ టెన్నీస్ ఛాంపియన్ షిప్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే చినరాజప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఏదో ఒక క్రీడలో రాణించాలని, క్రీడల వలన క్రమశిక్షణ అలవడుతుందని, క్రీడల్లో గెలుపు, ఓటమి సహజమని మనం ఏ క్రీడలో రాణించాలని అనుకుంటున్నామో ఆ క్రీడలో క్రమం తప్పకుండా అభ్యాసం చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఈపోటీలు అండర్-14, 17, 19 విభాగాల్లో బాయ్స్ అండ్ గర్ల్స్ కు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు సుమారు 350 క్రీడాకారులు హాజరయ్యారని పేర్కొన్నారు. అనంతరం రాజమహేంద్రవరానికి చెందిన జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కుమిలి రాంబాబును ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ పి.విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతను నాశనం చేసిన మూర్ఖుడు జగన్ రెడ్డి

## - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** తిరుమల పవిత్రతను నాశనం చేసిన మూర్ఖుడు జగన్ రెడ్డి అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విమర్శించారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రజా ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైన సందర్భంలో వారం రోజులు పాటు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి వెలసిన తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడలేని మూరుడన్నారు. హిందువులు ఏ కార్యక్రమం చేసిన భార్యాభర్తల కలిసి చేయటం జరుగుతుందని కానీ తిరుమల బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు జగన్ రెడ్డి ఒక్కరే పట్టుబట్టలు సమర్పించే వారిని అక్కడే సగం పవిత్రతను దెబ్బతీసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈరోజు దేవుడు ఉన్నాడు అనడానికి నిదర్శనం ఇర్రిపాక శివాలయం వద్ద జరిగిన సంఘటనని రుజువు చేస్తుందని నిలువెత్తు నీళ్లలో ఏలేరు నది ప్రవహించిన 12 జ్యోతిర్లింగాలు పక్కనే 12 అడుగులు కోత కు గట్టు గురైన ఎక్కడ జ్యోతిర్లింగాలు చెక్కు చేదరలేదన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ లు గా అన్యమతస్తులను ఏర్పాటుచేసి తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల మనోభావాలను దెబ్బతీశాదన్నారు. తిరుమలలో లడ్డు ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వును కలిపి ప్రసాదం తయారు చేస్తున్నారని చంద్రబాబు అన్ని రిపోర్టులు తెచ్చుకునే తిరుమల లడ్డు అపవిత్రతకు గురైందని తెలియజేయడం జరిగిందన్నారు. దీనిపై కూడా వైసిపి కోర్టుకెళ్లడం సిగ్గు చేటని జ్యోతుల నెహ్రూ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఇర్రిపాక గ్రామ టిడిపి అధ్యక్షులు జ్యోతుల నాగబాబు, కొత్తూరు గ్రామ టిడిపి అధ్యక్షులు చింతల కన్నారావు, పోసి బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో నడుస్తుంది

## - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో నడుస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడిలో గల సత్యదేవ కళ్యాణమండపంలో శుక్రవారం "ఇది మంచి ప్రభుత్వం" ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు మంచి పరిపాలన అందించి మంచి అనిపించుకుంటుందన్నారు. జనసేన, టిడిపి, బిజెపి కలిసి ఈ జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాయని గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి మీ సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగపతినగరం గ్రామపంచాయతీ పరిధి లో చిల్లంగి, జగపతినగరం, కిర్లంపూడి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజల యొక్క ప్రజా సమస్యల వినతులు స్వీకరిస్తారన్నారు. సమర్థవంతమైన పాలకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో వంద రోజుల సుపరిపాలన పూర్తిచేసుకుని ప్రజల నుంచి అభినందనలు అందుకుంటున్నారన్నారు. ముఖ్యంగా వంద రోజుల పరిపాలనలో 15 రోజులు వరదల బీభత్సంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని కానీ ప్రభుత్వం ముంపు ప్రజలను, రైతులను ఆదుకోవడంలో ముందు ఉందని చంద్రబాబు ప్రజలను ఓ తండ్రి లాగా కాపాడారన్నారు. అదేవిధంగా పింఛన్లు ఒకే సారీ వెయ్యి రూపాయలు పెంచి ఒకటో తారీఖున సచివాలయ సిబ్బందితో అందించడం, నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ ద్వారా 16437 ఉపాధ్యాయ ఉద్యోగ పోస్టులు భర్తీ చేయడం, ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్న కాంటీన్ లు ఏర్పాటుచేసి 5 రూపాయలకే భోజనం అందించడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, వంటి పనులు చేసి ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు మెచ్చుకుంటున్నారన్నారు.

# మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి నేతలు శ్రీకారం






**కాజులూరు,పెన్‌పవర్,సెప్టెంబర్20:** మండల పరిధిలోని శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి మండల పరిధిలోని పలు గ్రామాల్లో అధికారులు, కూటమి నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తూ 100 రోజుల పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు.ఈసందర్భంగా శీల గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం హర్షనీయం అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ మెగా డిఎస్సీ అమలు చేసిన ఘనత చంద్రబాబుదే అని కోమలి గుర్తుచేశారు.అలాగే శలపాక, శీల,కోలంక, పెనుమళ్ల, బంధనపూడి,గొల్లపాలెం,తదితర గ్రామాల్లో మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కూటమి నేతలు, పంచాయతీ కార్యదర్శుల సంయుక్త ఆధ్వర్యంలో100 రోజుల అనంతరం గ్రామాల్లో చేసిన అభివృద్ధిని వారంతా వివరించారు.కార్య క్రమం లో సలాది సాయిబాబు,వనుం వీరబ్రహ్మం,పేపకాయల బాజ్జీ,అంగర కృష్ణ,పంచాయతీ కార్యదర్శులు ఎండీ జలాల్, కె.సూరిబాబు,కె.అనంతలక్ష్మి,పెద్దరెడ్డి నాగేశ్వరరావు, దేవు రామకృష్ణ,డీపీ శ్రీదేవి,వీఆర్వో గనికమ్మ, మహిళా పోలీస్ జయశ్రీ పాల్గొన్నారు.

# అక్కినేని అవార్డుతో రవీంద్రనాథ్ గిరి కి సత్కారం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబరు 20:** స్వీయ లోపాలను గుర్తించి , తనకు తగ్గ పాత్రలు ఎంచుకుని మహానటుడిగా స్వయంకృషితో ఎదిగిన అక్కినేని నాగేశ్వరరావుని అభిమానులే కాకుండా అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సూచించారు. అక్కినేని అభిమాన సంఘం ఆధ్వర్యాన అడబాల మరిడయ్య తదితరుల సారధ్యంలో నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాన్ని శుక్రవారం సాయంత్రం స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని జిత్ మోహన్ మిత్ర కళావేదికపై నిర్వహించారు. శ్రీపాద జిత్ మోహన్ మిత్ర అధ్యక్షత వహించారు. ముద్రగడ ఏసుబాబు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈసందర్భంగ విశాఖకు చెందిన రచయిత, గాయకుడు, నటుడు రవీంద్రనాథ్ గిరిని అక్కినేని అవార్డుతో ముఖ్య అతిధి గన్ని కృష్ణ తదితరులు సత్కరించారు. పివిఎస్ కృష్ణారావు , నిమ్మలపూడి గోవింద్, వి జగపతి, అడబాల మరిడయ్య, బి సీతారామారావు, జల్లి శివప్రసాద్, సుక్కిరెడ్డి శ్రీనివాసరావు, డా గిరజాల సోమరాజు నాయుడు, ఏ ఎస్ ఆనంద్, వి జగపతి, పోస్టల్ ఎన్ ఎన్ వి ప్రసాద్ తదితరులు అభినందించారు. సత్కార గ్రహీత రవీంద్రనాథ్ గిరి మాట్లాడుతూ తన తల్లి అక్కినేని అభిమాని కావడంతో ఉగ్గుపాలతోనే అక్కినేని గురించి తెలుసుకునే అవకాశం లభించిందన్నారు.

**రామకృష్ణ అవార్డుతో ప్రసాద్ కి సత్కారం ..**

అంతకుముందు జిత్ మోహన్ మిత్ర మ్యూజిక్ అకాడమీ4వ వార్షికోత్సవం సందర్భంగా సినీ గాయకుడు రామకృష్ణ వార్డుతో సీనియర్ సింగర్ డివిల్వి ప్రసాద్ ని జిత్ మోహన్ మిత్ర, పివిఎస్ కృష్ణారావు తదితరులు సత్కరించారు. గుంటూరు శ్రీనివాసరావు, వంక బాలకృష్ణ, మహేష్, సూర్య సిద్ధాంతి, ఎబి కృష్ణశర్మ,తదితరులు పాల్గొన్నారు.

# తమ ప్రభుత్వంలో రోడ్లన్నీ అభివృద్ధి పరుస్తాం

## జగ్గంపేట జనసేన ఇంచార్జ్

## తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** తమ కూటమి ప్రభుత్వంలో అద్వాన్న రోడ్డులన్ని అభివృద్ధి పరుస్తామని జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం కిర్లంపూడి మండలంలోని చిల్లంగి నుండి వేలంక వెళ్లే రహదారిని తుమ్మలపల్లి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు పూర్తిగా అద్వానంగా మారడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రోడ్లకు నిధులు కేటాయించారన్నారు. అలాగే కిర్లంపూడి మండలంలో కొన్ని రోడ్లను పరిశీలించి వాటి మరమ్మత్తులు నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లామని త్వరలోనే ఈ రోడ్లకు విముక్తి కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి జనసేన మండల అధ్యక్షులు ఉలిసి ఐరాజు, ఎలుబండి శివ, కాయల మణికంఠ, చిట్నీడి సురేంద్ర, ఇంటి పవన్, తామరాడ ఎంపీటీసీ రాజా, గోకడ ప్రసాద్, రామవరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను, మొగిలి గంగాధర్, సత్యం శెట్టి గణేష్, ఎల్లపు రాంబాబు, గంధం ప్రభాకర్, పాలెం బాబి, రేవూరి శ్రీనివాస్, కోలమూరు బుజ్జి, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో విజయవంతంగా డెంటల్ ఓరల్ సర్జరీలు




**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** కాకినాడ జిల్లాలో కాకినాడ జిజిహెచ్ లో తప్ప జిల్లాలో మరెక్కడా జరగని డెంటల్ ఓరల్ సర్జరీ లు ఒక్క జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోనే జరుగుతున్నాయి. జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెంట్ డాక్టర్ టి.ప్రణీత్(జనరల్ సర్జన్) నేతృత్వం లో డాక్టర్ ఎస్.శంకర్ రావు (ఓరల్ అండ్ మాక్సిల్లోఫేషియల్ సర్జన్) చేస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం రెండు సర్జరీలు చేశారు. తుని గ్రామానికి చెందిన ఎన్.నూకరాజు అనే వ్యక్తి కి ఆక్సిడెంట్ అయ్యి దవడ ఎముక విరిగింది. ఆ ఎముక అతుక్కోవడానికి ప్లేట్ వేసి సర్జరీ చేశారు. కత్తిపూడి గ్రామానికి చెందిన పి.యెర్రయ్య అనే వ్యక్తి కి ఆక్సిడెంట్ అయ్యి గెడ్డం ఎముక విరగడంతో ఆ ఎముక అతుక్కోవడానికి ప్లేట్ వేసి సర్జరీ చేయడం జరిగింది. ఈ రెండు సర్జరీ లు కూడా విజయవంతం గా పూర్తి చేశారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కువ ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్ లు ఇక్కడ ఉచితంగా జరగడం వల్ల బాధితులు ఆపరేషన్ చేసిన డాక్టర్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## పరిశుభ్రతకు ప్రధాన కారణం ప్రజలు-రాజశేఖర్



**గోపాలపురం పెన్ పవర్ సెప్టెంబర్ 20** ప్రపంచ దేశాలలో భారత్ పరిశుభ్రతలో ముందంజ లో ఉంది అంటే దానికి ప్రధాన కారణం దేశ ప్రజలే అని పెద్దాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సనపల రాజశేఖర్ అన్నారు. మహాత్మా గాంధీ 150వ జయంతిని పురస్కరించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర మిషన్, స్వచ్ఛభారత్ మిషన్ , స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాలు ఏర్పాటు చేశారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా తడి చెత్త ,పొడి చెత్త వలన ఉపయోగాలు, ప్రమాదకరమైన చెత్త వల్ల వచ్చే నష్టాలు వంటి వాటి గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త లేకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని అన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వలన దోమలు వృద్ధి చెంది తద్వారా ప్రజలు అనారోగ్యం పాడిన పడతారని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత సైతం ఎంత అవసరం అన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ కాశి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి కొయ్య నాగరాజు, ఏఎన్ఎం బి.జ్యోతి, ఆశా వర్కర్లు ఎస్ .పోచమ్మ, పి. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర కాలువ గట్టున భారీ అన్న సమారాధన



**గోపాలపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 20.** నియోజకవర్గంలోని నల్లజర్ల మండలంలోని అనంతపల్లి గ్రామ శివారులో ఎర్ర కాలువ గట్టున ఉన్న శ్రీ సిద్ధి వినాయక ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకుని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గణనాధుని ఉత్సవ విగ్రహం నిమజ్జనం అనంతరం భక్తుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 20 రకాల వివిధ వంటకాలతో ఏర్పాటు చేసిన ఈ అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులుభారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. గత 40 ఏళ్లుగా ఎర్ర కాలువ గట్టుపై ఉన్న శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆలయం వద్ద ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీకి వసతులు కల్పించాలి




**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల్లో మౌలిక వసతులు కల్పించి, అధ్యాపకులను నియమించి, ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభన) ఆధ్వర్యంలో శుక్రవారం రాజపూడి గ్రామం జూనియర్ బాలికల కాలేజీ వద్ద జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి కె. సతీష్ పాల్గొని మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రవ్యాప్తంగా మండలానికి కో ఎడ్యుకేషన్ కాలేజీ కాకుండా వేరొక బాలికల కాలేజీ ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటినుంచి కూడా ఆ కళాశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థుల చదువులు అద్వానంగా మారాయని విమర్శించారు. ఈ కాలేజీలో నిర్వహణకు గత ప్రభుత్వం వేలకోట్లు ఫండింగ్ రిలీజ్ చేసిందని, ఆ ఫండింగ్ అంతా ఏమైందని ఆయన ప్రశ్నించారు. పొత్తులో భాగంగా అధికారం చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వం కళాశాలలపై దృష్టి పెట్టకుండా మద్యం షాపులపై దృష్టి పెట్టి వాటిని ఎలాగా అభివృద్ధి పరచాలో అనే ఆలోచనలో ఉన్నారే తప్ప విద్యార్థుల భవిష్యత్ ఏంటని, వాళ్లకి ఏం అవసరాలు ఉన్నాయో అనేది పక్కన పెడుతున్నారని ఆయన తెలిపారు. ఇకనైనా విద్యాశాఖ మంత్రి, ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే ఇలాంటి కాలేజీలపై దృష్టి పెట్టి, మౌలిక వసతులు కల్పించి, కాలేజీలో ల్యాబ్లు, అధ్యాపకులను నియమించి, చదువులకు ఆటంకం కలగకుండా విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని ఈ కాలేజీల ను అభివృద్ధి పరచాలని ఆయన డిమాండ్ చేశారు.